

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ

## పోలీస్ ప్రజావాణికి 8 ఫిర్యాదులు

వనపర్తి టౌన్, అక్టోబర్ 30: జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి 8 ఫిర్యాదులు అందాయని అదనపు ఎస్పీ రామదాస్ తేజోవత్ తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ఆయన స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను చట్టప్రకారం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. ప్రజావాణిలో భార్యాభర్తల ఫిర్యాదులు 5, భూతగాదా ఫిర్యాదులు 3 మొత్తం 8 ఫిర్యాదులు అందాయని ఆయన చెప్పారు.

## 7వవార్డులో సమస్యల పరిశీలన



పరిసరాలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్

వనపర్తి,అక్టోబర్ 30: పట్టణంలోని 7వ వార్డులోని సమస్యలను మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వార్డులోని ప్రజలతో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉన్నాయా, ప్రతి రోజూ మంచినీళ్లు వస్తున్నాయా అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న పాడుబడ్డ బావిని పరిశీలించారు. వెంటనే దానిని పూడ్చివేయాలని, వార్డుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అలాగే ఎటువంటి సమస్యనైనా తన దృష్టికి తీసుకరావాలని స్థానికులకు సూచించారు. కార్యక్రమం లో అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సాధన పరీక్ష విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న సెక్టోరియల్ అధికారి మహానంది

వనపర్తి టౌన్, అక్టోబర్ 30: నవంబర్ 3న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రాష్ట్ర సాధన పరీక్షను విజయవంతం చేయాలని జిల్లా సెక్టోరియల్ అధికారి మహానంది, బాలికల విద్యాధికారి అధికారిణి సుబ్బలక్ష్మి, నోడల్ అధికారి చంద్రశేఖర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఎంఈవోలు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, సీఆర్పీలు, నోడల్ అధికారులకు సాధన పరీక్ష నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని 33జిల్లాల్లో వనపర్తి జిల్లా విద్య స్థాయిని తెలుసుకునేందుకు ఈ సాధన పరీక్ష దోహదపడుతుందని, జిల్లా వ్యాప్తంగా 423పాఠశాలల్లోని 3,6,9తరగతులకు చెందిన విద్యార్థులకు ఈ పరీక్షలు ఉంటాయన్నారు. ప్రతి మూడేండ్లకు ఒకసారి ఈ పరీక్ష ఉంటుందన్నారు. ప్రతి మండల కేంద్రంలో ఉన్న ఇంటర్ ఆపై విద్యార్థుల చేత ఈ పరీక్షలు నిర్వ హించనున్నట్లు వారు చెప్పారు. సాధన పరీక్షను విజయవంతం చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో కృష్ణయ్య, లక్ష్మణ్‌నాయక్, కాంప్లెక్స్ హెచ్ఎంలు ఉమాదేవి, సెక్టోరిల్ అధికారి యుగంధర్ ఉన్నారు.

# ఎన్నికల్లో సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకం

- **కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

వనపర్తి,అక్టోబర్ 30: ఎన్నికల నిర్వహణలో సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ పేర్కొన్నారు. కలెక్టరేట్ ఎన్ఐసీ కాన్ఫరెన్స్ హాల్లో సెక్టోరియల్ అధికారులకు సోమవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారులు పోలింగ్ రోజున సెక్టార్ వారీగా పోలింగ్ సజావుగా జరిగే విధంగా సెక్టోరియల్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమయానికి మాక్ పోలింగ్ జరగటం, అన్ని క్లియర్ అయ్యాక పోలింగ్ ప్రారంభం చేయడం, ఎక్కడైనా సాంకేతిక సమస్య తలెత్తితే వెంటనే పరిష్కరించే విధంగా ఈవీఎంల పని తీరు ఏర్పాటుపై పూర్తిస్థాయిలో అవగాహన, శిక్షణ పొందాలని సూచించారు. ఎలాంటి తప్పులు, నిర్లక్ష్యానికి తావు లేకుండా ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సిద్ధం కావాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తిరుపతిరావు, సహాయ రిటర్నింగ్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

### సీ విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

వనపర్తి,అక్టోబర్ 30: ఎన్నికలు పారదర్శకంగా జరగడానికి ప్రజలు సీ విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ కోరారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన సోమవారం సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా ఓటర్లకు ప్రలోభాలు పెట్టినా, ఓటర్లను భయబ్రాంతులకు గురిచేసినా సీవిజిల్ యాప్ ద్వారా ఎవరైనా సరే సమాచారం ఇవాలన్నారు. ఫిర్యాదు అందిన 100నిమిషాల్లో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అందుకే ఎలక్షన్ కమిషన్ ప్రజల చేతిలో సీ విజిల్ అనే బ్రహ్మాస్త్రం పెట్టిందన్నారు. అండ్రాయిడ్ మొబైల్ ఉన్న ఎవరైనా సరే సీ విజిల్ యాప్‌ను ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. సమస్యను ఎప్పటికప్పుడు ఫొటో లేదా వీడియో తీసి సమస్యను సంక్షిప్తంగా టైప్ చేసి పంపించాల్సి ఉంటుందన్నారు. సీ విజిల్ ద్వారా చేసే ఫిర్యాదుదారులు పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఎన్నికలు సజావుగా పారదర్శకంగా జరగాలంటే ప్రజలు తమ కండ్ల ముందు కనిపిస్తున్న అన్యాయాన్ని వెంటనే సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. సీ విజిల్ యాప్ సురక్షితమైనదని, దీనిని ఆపరేటింగ్ చేయడం సైతం చాలా సులువైందన్నారు. ఇంగ్లిష్, తెలుగులో కానీ సమస్యను పంపించవచ్చునన్నారు. అందుకు ప్రతి పౌరుడు జిల్లాలో సీ విజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఎన్నికల కమిషన్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు తోడ్పాటునందించాన్నారు.




పోలింగ్ కేంద్రాల నిర్వహణపై సెక్టోరియల్ అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

# ప్రజా సంక్షేమం కోసం తపన పడే వ్యక్తి సింగిరెడ్డి

- **నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూర్ ప్రమోద్‌రెడ్డి**

వనపర్తి,అక్టోబర్ 30: నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతం పరితపించే నాయకుడు ఉద్యమ నాయకుడు, మంత్రి నిరంజన్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీని అందించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూర్ ప్రమోద్‌రెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలోని హనుమాన్‌టేకిడి, గాంధీచౌక్‌ల్లో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా బీ ఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను అందిస్తూ వివరించారు. జిల్లాకు రాష్ట్రంలోనే ప్రత్యేక స్థానాన్ని మంత్రి కల్పించారన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచారన్నారు. కేవలంలో ఐదేండ్లలో జిల్లాలో అన్ని రకాల వసతులను కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అలాంటి నాయకుడికి భార్టీ మెజార్టీ ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు.

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమేశ్‌గౌడ్, ఆర్టీఏ సభ్యుడు ఆవుల రమేశ్, కౌన్సిలర్లు బండారుకృష్ణ, మార్కెట్ డైరెక్టర్ యు గేందర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు గులాం ఖాదర్, నాయకులు, కిట్టు, రహీం, అస్లాం, రఘు, వెంకటేశ్, తదితర నాయకులు పాల్గొన్నారు.



వనపర్తి పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల సమన్వయకర్త వంగూర్ ప్రమోద్‌రెడ్డి

## బాలల చట్టాలపై అవగాహన

వనపర్తి టౌన్, అక్టోబర్ 30: జిల్లా కేంద్రంలోని చైతన్య ఒకేషనల్ కళాశాలలో సోమవారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బాలల సంరక్షణ అధికారి రాంబాబు హాజరై మాట్లాడుతూ సురక్షితమైన స్పర్శ, సురక్షితంకాని స్పర్శపై వివరించారు. బాలల రక్షణ, సంరక్షణ అవసరం ఉన్న బాలల కోసం పనిచేసే విభాగాలు, వారి బాధ్యతలను వివరించారు. భ్రూణ హత్యలు, చిన్న వయస్సులో వివాహాలు చేయడంతో వారి హక్కులను ఉల్లంఘించడం అవుతుందన్నారు. లైంగిక వేధింపులు, బాల కార్మికులు, బాల్య వివాహాలు జరుగుతుంటే హెల్ప్‌లైన్ 1098, 100, 181 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. బాలల హక్కుల చట్టాల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని, అన్ని శాఖల అధికారులు వారి హక్కు లను పరిరక్షించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో చైల్డ్‌లైన్ సభ్యులు రవిరాజు, రాజు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బాలల హక్కుల చట్టాలపై అవగాహన కల్పిస్తున్న బాలల సంరక్షణ అధికారి ఎం.రాంబాబు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ‘1’ లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
Cont. 7799955358, 7799955357
NT-MBNR

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**PLOT FOR SALE**

★ కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794